www.prajasakti.com


ప్రజాశక్తి

మంగళవారం 25 జులై 2023

5

వైఎస్ఆర్





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

డెయిరీ సొసైటీలు బలోపేతం : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

జిల్లాలో పాల ఉత్పత్తిని పెంచి డెయిరీ సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో కలెక్టర్ వి.విజయ్ రామరాజు, జెసి గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనాతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పులివెందుల నియోజక వర్గం లోని పెండ్లిమర్రి, వీరపునాయునిపల్లె మండలాల పరిధిలో ఇప్పటి వరకు నిర్వహణలో ఉన్న, విస్తరణ చేపట్టిన గ్రామాలలో పాల ఉత్పత్తి దారుల నుంచి పాల సేకరణ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రస్తుతం నిర్వహణలో వెను కబడి ఉన్న సంఘాలను పక్కా గ్రామాలు, మండలాల డెయిరీ సంఘాలకు సమ్మిళితం చేయాలన్నారు. యూనిట్లలో ఒకసారి మిషనరీ ఏర్పాటు చేశాక పాల సేకరణ ఆగకూడదన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఎంపిడిఒలు, మెంటర్లు, ఆర్ఐసి, ఎపిడిడిసిఎఫ్ పూర్తి బాధ్యతతో కార్యాచరణ చేపట్టా లన్నారు. ఇప్పటికే పాల సేకరణ జరుగుతున్న గ్రామాల్లో రిజిస్టర్ అయిన పాడి రైతులు క్రమం తప్పకుండా పాలు పోసేలా చర్యలు చేపట్టాలన్నారు. పాల ఉత్పత్తి తక్కువగా ఉన్న గ్రామాల్లో రైతులను ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల నుంచి పశువుల కొనుగోలు, యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందివ్వాలన్నారు. బల్క్ మిల్క్ యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా సహకార అధికారి, పశుసంవర్ధక శాఖ జెడి, డిఆర్‌డిఎ పీడీలను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఆనంద్‌నాయక్, జిల్లా సహకార అధికారి సుభాషిణి, ఎపిడిడిసిఎఫ్ పులివె ందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎల్. వెంకటేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ శారదా, ఎంపిడిఒలు, మెంటర్లు, ఆర్ఐసి, ఎపిడిడిసిఎఫ్, సిసిసి సిబ్బంది పాల్గొన్నారు.



దీక్షలు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పాఠ్య పుస్తకాల కోసం రోడ్డెక్కడం ప్రభుత్వానికి సిగ్గుచేటు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళన చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు చేటు అని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి మనోహర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాయక్, సురి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వమే ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని కలెక్టరేట్ ఎదుట 6 గంటల నిరసన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కళాశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠ్యపుస్తకాలు లేకుండా చదువులు ఎలా కొనసాగించాలని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇంటర్మీడియట్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వెంకట సుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, వినయ్, వీరపోగు రవి, సుమంత్, సందీప్, కలివెల రాజశేఖర్, రమేష్, ప్రసంగి, అరవింద్, సురేష్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడీ, అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

- అఖిలపక్ష పార్టీ, మహిళా సంఘాల డిమాండ్
- అల్మాస్‌పేట నుంచి ఏడు రోడ్ల వరకు భారీ ర్యాలీ
- ఆర్‌డిఒకు వినతి పత్రం సమర్పించిన నేతలు



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ప్రజాశక్తి - కడప అర్బన్

మణిపూర్‌లో మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కల్పించలేని మోడీ, అమిత్‌షా తక్షణమే రాజీనామా చేయాలని అఖిల పక్ష నేతలు డిమాండ్ చేశారు. సోమవారం నగరంలో అఖిల పక్ష పార్టీలు, మహిళా సంఘాలు చేపట్టిన నిరసన తెలియజేశారు. బాబు బాయ్ నేతృత్వంలో అల్మాస్ పేట నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ మారణ హోమాన్ని కారకులైన బిజెపి ప్రభుత్వం మేయితీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీని వల్ల కుకీ తెగకు చెందిన గిరిజనలు అభద్రత భావానికి గురై తమ భూములను, రిజర్వేషన్లను మేయితల చేతికి వెళ్లిపోవటానికి నిరసిస్తూ ట్రైబల్ సోల్జారిటీ మార్చ్ పేరిట మెటీలకు ఇచ్చిన ఎస్టీ రిజర్వేషన్ రద్దు చేయాలని ర్యాలీ నిర్వహించారని పేర్కొన్నారు. ఇలా రెండు తెగలకు మధ్య మొదలైన ఘర్షణ 270 గ్రామాలను, 3,400 పై ఇళ్లను అగ్నిహోమంగా మార్చి ధ్వంసం చేశారని చెప్పారు. వేలాది మందిని హతమార్చుతుంటే ప్రపంచ ప్రఖ్యాతి చెందిన క్రీడాకారులు, రాజ్యసభ మెంబర్ అయిన మేరీ కోమ్ తమ ట్విట్టర్‌లో దేశ ప్రధాని మోడీకి, హోమ్ మంత్రి అమిత్‌షాని ట్యాగ్ చేసినా మణిపూర్ రాష్ట్రం తగలబడిపోతుంది కాపాడండి అని మొర పెట్టుకున్నారని పేర్కొన్నారు. అయినా నరేంద్ర మోడీ మౌనం వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత జరుగుతున్నా నరేంద్ర మోడీ మౌనం పట్ల మణిపూర్ ప్రజలు దిగ్భ్రాంతికి గురవుతూ కనీసం జూన్ 18న మన్ కీ బాత్ ప్రసారంలో మణిపూర్ మారనకాండం గురించి ప్రస్తావన లేదని వాపోయారు. 550 పౌర సమాజ బృందాలు, ప్రజా ప్రతినిధులు, రచయితలు కలిసి విచ్చిన్నకర రాజకీయాలకు తావు లేకుండా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. మోడీ మణిపూర్ గురించి పట్టించుకోకపోగా అమెరికా పర్యటనకు వెళ్లడం సిగ్గు చేటు అన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి. ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, తెలుగుదేశం అమీర్ బాబు, కార్పొరేటర్ ఉమాదేవి, వైసిపి అహ్మద్ బాషా, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, కాంగ్రెస్ సత్తారు, ఏపీ మహిళా సమాఖ్య బస్సురునిసా, ఐద్వా జిల్లా అధ్యక్షులు ఐ. ఎన్. సుబ్బమ్మ, మహిళా నేతలు పర్వీన్, సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, నగర కన్వీనర్ మైనుద్దీన్, వైయస్సార్సీపి సుభాన్ బాషా, షఫీ, మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు.



పరీక్షలను పర్యవేక్షిస్తున్న పరీక్షల నియంత్రణాధికారి ఈశ్వరరెడ్డి

బిఇడి పరీక్షలు ప్రారంభం

- ఇద్దరు విద్యార్థులు డీబార్

ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయ పరిధిలోని బిఇడి ఒకటి, నాలుగు సెమిస్టర్ల పరీక్షలు, సెకండ్ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. కడపలోని ఎస్‌సి డిగ్రీ కళాశాల, పుష్పగిరి బిఈడి కళాశాల, నిర్మల బిఎడ్ కళాశాల, నాగార్జున డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను వైవీయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ఇద్దరు విద్యార్థులను డీబార్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విసి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య మార్గదర్శకంలో పరీక్షల ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఏ చిన్న సమస్య తలెత్తిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

గృహ నిర్మాణ లక్ష్య సాధనకు కృషి

ప్రజాశక్తి - కడప

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న జగనన్న గృహాలను వేగవంతంగా పూర్తిచేయాలని ప్రజలకు త్వరితగతిన అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ వి. విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభా భవన్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ జి.గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ గంగాధర్ గౌడ్‌లతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, మౌలిక వసతులు, జగనన్న సంపూర్ణ గృహహక్కు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి, సర్వీసు రిక్వెస్టులు- పరిష్కారాలు తదితర అంశాలతో కూడిన ఎజెండాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ నేరుగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయాన్ని గృహనిర్మాణ లక్ష్యాన్ని త్వరితగతిన నిర్ణిత గడువులోగా సాధించాలని అన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని.. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. లే అవుట్ పూర్తయినవి, పూర్తి కానివీ, గ్రౌండింగ్ ప్రారంభమైనవి, మేస్త్రీలతో టై అప్, ఇసుక, ఐరన్, సిమెంట్ మొదలైన మెటీరియల్, ఫైనాన్స్ అసిస్టెన్స్ మొదలైన అన్ని రకాల సదుపాయాలను సమకూర్చి. నిర్మాణ పలనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కార్యక్రమంలో బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఒ లు వెంకట రమణ, వెంకటేష్, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

అర్జీదారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప

'స్పందన' ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జెసి జి.గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్వో గంగాధర్ గౌడ్, డ్వామ, డిఆర్‌డిఎ, ఐసిడిఎస్ పీడీలు యదుభూషన్ రెడ్డి, ఆనంద్ నాయక్, శ్రీలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ రామమోహన్ హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. కడప మారుతీ నగర్‌కు చెందిన సంపూర్ణ తనకు ప్రభుత్వం నుంచి ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. పులివెందుల మండలం నగిరిగుట్టకు చెందిన ఎస్. ఆఫీయా తన కుమార్తె రేషన్ లబ్ది వివరాలు వేరొకరి రేషన్ కార్డులో నమోదయ్యాయని తమకు న్యాయం చేయాలని కోరారు. బద్వేలు మండలం కొత్త చెరువుకు వారిపల్లెకు చెందిన కమలమ్మ వనంపుల పంచాయతీ గోపాల పురంలో ఉన్న తన భూమిని అటవీశాఖ వారు స్వాధీనం చేసుకున్నారని, తనకు న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో సిపిఒ వెంకటరావు, డిఎమ్ హెచ్ఒ డాక్టర్ నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ వీరన్న, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వ్యవసాయ శాఖ జేడీ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఇ శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న జడ్జి ప్రదీప్‌కుమార్

పిల్లల ఆరోగ్య విషయం పట్ల ఎప్పటి కప్పుడూ జాగ్రత్తలు తీసు కోవాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎం. ప్రదీప్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాలను జడ్జి సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందు కున్న వసతి సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీ లించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కోసం స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు. జువెనైల్ జస్టిస్ చట్టం, తప్పిపోయిన, గుర్తించని పిల్లలు, న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థ, ఉచిత న్యాయ సహాయం వంటి అంశాలను గురించి వివరిం చారు. కార్యక్ర మంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ , పిల్లలు పాల్గొన్నారు.

డిఇఒపై కలెక్టర్‌కు ఎమ్మెల్సీ ఫిర్యాదు

ప్రజాశక్తి - కడప అర్బన్

డిఇఒ రాఘవరెడ్డి వ్యవహార శైలిపై టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి కలెక్టర్ విజయరామరాజుకు ఫిర్యాదు చేశారు. సోమవారం స్పందనలో ఫిర్యాదు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల్లో భారీ స్థాయి అవినీతి చోటు చేసుకుందని తెలిపారు. ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవాల్సిన డిఇఒ అసభ్యకరంగా, అనుచితంగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులపై అసభ్య పదజాలం వాడుతున్నారని పేర్కొన్నారు. టీచర్లను కులం పేరుతో దూషించడం తగదని తెలిపారు. డిఇఒ కార్యాలయం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందనే ఆరోపణలున్నాయని చెప్పారు. ఉపాధ్యాయులను సమానంగా చూడాల్సిన డిఇఒ ఒక సంఘానికి వత్తాసు పలకడం సరికాదన్నారు. ఆ సంఘ నేతను ఆయన ఛాంబర్‌లో కూర్చోబెట్టుకుని కార్యాకలాపాలు సాగించడం దుర్మార్గమన్నారు. డిఇఒ పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. రాంగోపాల్ రెడ్డి వెంట పార్లమెంట్ మీడియా కో- ఆర్డినేటర్ జనార్ధన్, తెలుగురైతు జిల్లా కన్వీనర్ శివారెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భరత్, ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి గడ్డం శ్రీనివాసులు, ఉదయ్, జీవన్, నవీన్, విశ్వనాథ్ ఉన్నారు.

అడ్మిన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప



డిఇకి సమస్యను వివరిస్తున్న పాలగిరి శివ

అలంకాన్ పల్లి సచివాలయం అడ్మిన్‌పై తక్షణమే చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ కోరారు. సోమవారం కడప నగరపాలక సంస్థలో జరిగిన స్పందన కార్యక్రమంలో డిఇని కలిసి సమస్యను వివ రించారు. చిల్లు పార్వ తమ్మ అనే వృద్ధురాలు ఇంటి కుళాయి కనెక్షన్‌కు నమోదు చేసుకుందని, సచివాలయం అడ్మిన్ ఎటువంటి కారణాలు చెప్పకుండా కనెక్షన్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అక్కడ ఉన్న స్థానికులు అడ్మిన్ పని తీరు బాగలేదని పేర్కొన్నారు. తక్షణమే విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షుడు సిద్ధయ్య, వృద్ధురాలు, సహాయకురాలు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉద్యోగ మేళా

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 26,27లలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిసిటివి విడిభాగాలను అమర్చాల్సి ఉంటుందని తెలిపారు. మహిళా అభ్యర్థులు మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని పేర్కొన్నారు. పదవతరగతి నుంచి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. వయసు 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలో పని చేయాల్సి ఉంటుందని, జీతం రూ.11,022 జీతంతో పాటు ఒటి, క్యాంటిన్, మెడికల్ సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ మహిళలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉద్యోగ మేళా 26న ఉదయం 10 గంటలకు పెండ్లిమర్రి మండలం ఎంపిడిఒ, మధ్యాహ్నం 2 గంటలకు వేంపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో ఉంటుందని పేర్కొన్నారు. 27న ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో, మధ్యాహ్నం 2 గంటలకు సికె దిన్నె ఎంపిడిఒ కార్యాలయంలో మేళా ఉంటుందని తెలిపారు. వివరాలకు 6305992081, 9542352809లలో సంప్రదించాలని పేర్కొన్నారు.



నిరసన తెలియజేస్తున్న ఎన్‌జిఒ సంఘం నాయకులు, సచివాలయ ఉద్యోగులు

ఉద్యోగిపై దాడి గర్హనీయం

ప్రజాశక్తి -కడప అర్బన్

నగరంలో 13వ డివిజన్ ప్లానింగ్ కార్యదర్శిగా పని చేస్తున్న రామమోహన్‌పై కొందరు వ్యక్తులు సచివాలయంలో కి వెళ్లి దౌర్జన్యంగా చేసిన దాడి చేయడం హేయనీమని ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు, జెఎసి చైర్మన్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సచివాలయ ఉద్యోగులతో కలిసి కార్పొరేషన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డ్ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రజలకు అన్ని రకాల సేవలను సచివాలయం వ్యవస్థ ద్వారా అందుబాటులో ఉంచారని పేర్కొన్నారు. ప్రజా సేవలో విధులు నిర్వర్తించే క్రమంలో అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను పై అధికారుల ఆదేశాలతో అపారని, సదరు ఉద్యోగులపై దాడి చేయడం దుర్మార్గమని చెప్పారు. ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఎస్పీ, కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయం ఉద్యోగులపై దాడులు జరిగిన వెంటనే స్పందించి బాధ్యులపై కేసులు నమోదు చేయించి, సచివాలయం ఉద్యోగులకు అండగా నిలిచిన కార్పొరేషన్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవికుమార్, నగర అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి శైలేస్వర్ రెడ్డి, నాయకులు నాగార్జునరావు, పద్మనాభ రావు, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు హీరా మియ్యా, కార్య దర్శి ప్రసాద్, అసోసియేట్ ప్రెసిడెంట్ హరి రామ్, నాయకులు లక్ష్మణ్, హేమంత్ కుమార్, కవిత పాల్గొన్నారు.

పీజీ 3వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ పీజీ కళాశాలల విద్యార్థుల 3వ సెమిస్టర్ ఫలితాలను వి సి ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డితో కలసి సోమవారం తన ఛాంబరులో విడుదల చేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చిలో 3వ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించామన్నారు. పరీక్షా ఫలితాలను సబ్జెక్టుల వారీగా వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ విభాగం సహాయ అధికారి డాక్టర్ సుమిత్ర పాల్గొన్నారు.

నేటి యువతకు ఆదర్శం గుర్రం జాషువా

ప్రజాశక్తి - బద్వేల్

నేటి యువత గుర్రం జాషువాను ఆదర్శంగా తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు అన్నారు. సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుర్రం జాషువా 52వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ జాషువా 1895, సెప్టెంబర్ 28న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారన్నారు.. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేశారని, ఆ ఉద్యోగం పోవడంతో రాజమండ్రి వెళ్లి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పనిచేశారని చెప్పారు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ ఉండేవారని తెలిపారు. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేశారన్నారు. ఎన్నో అవమానాలు పడ్డారని, జీవనం కోసం ఎన్నో రకాల ఉద్యోగాలు చేసిన జాషువాకు 1964లో ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలిలో సభ్యత్వం లభించిందన్నారు. 1971 జూలై 24న గుంటూరులో గుర్రం జాషువా మృతిచెందారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటయి జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబు నాయకులు కొండయ్య, డివైఎఫ్ఐ మహిళా కన్వీనర్ దేవి, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, ఇమ్మానేలు, సురేష్ ,ఆంజనేయులు, గురవయ్య, రాజేష్, శ్రీనివాసులు , సిద్ధార్థ, మహిళా సంఘం నాయకురాలు అనంతమ్మ పాల్గొన్నారు.



గుర్రంజాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతున్న మనోహర్

ఆప్కాస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగుల తరహాలోనే ఆప్కాస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆప్కాస్ ఉద్యోగులకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆప్కాస్ సిబ్బందికి వర్తింపజేయాలని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వచ్చేవని, ఇప్పుడు అమలు కావడం లేదని వాపోయారు. వికలాంగులు ఎవరైనా ఉంటే వారికి వచ్చే పింఛను ప్రభుత్వం తొలగించిందని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతూ ఉంటే వారిని చూసి ప్రభుత్వం ఆనందంగా ఉందన్నారు. 2014, జూన్ 2 నాటికి కాంట్రాక్ట్ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని రెగ్యులర్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసిందని తెలిపారు. ఆప్కాస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో ఆగస్టు 14న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. దానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని పేర్కొన్నారు. ఇది కార్మికుల తప్పు కాదు రాష్ట్ర ప్రభుత్వం తప్పే అన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. వెంకటసుబ్బయ్య, ఎం. రవి ప్రకాష్, రిమ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.వి. సుదర్శన్, ఉపాధ్యక్షులు బాలాజీ రావు, సురేష్ కుమార్, ఏసన్న, కార్యదర్శులు రాజారత్నం, చెన్నయ్య, కొండయ్య, జిల్లా వ్యాప్త ఆప్కాస్ కార్మికులు పాల్గొన్నారు.

పాఠశాల భవనం ప్రారంభం

ప్రజాశక్తి - ఒంటిమిట్ట



పాఠశాల భవనం ప్రారంభిస్తున్న మేడా, ఆకేపాటి

మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో నిర్మించిన ఎలిమెంటరీ స్కూల్ భవనాన్ని సోమవారం రాజంపేట ఎంఎల్ఎ మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల భవనం నిర్మాణానికి రూ. 20 లక్షలు సర్వశిక్ష అభియాన్ వారి అందజేయగా నిర్మిం చారని చెప్పారు. అనంతరం పాఠశాల భవనంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. చివరిగా తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. మండలంలోని పేదలకు భూములు పంచాలని, అందుకు కనీసం వెయ్యి ఎకరాల భూమిని సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇప్పటికే రాజంపేట, నందలూరు మండలాల్లో భూ పంపిణీ చేశామన్నారు. కార్యక్ర మంలో తహశీల్దార్ మాధవీలత, రెవెన్యూ సిబ్బంది, సిఐ పురుషోత్తమరాజు, ఎస్ఐ మధుసూదన్‌రావు, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

పోరుమామిళ్ల టౌన్ : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకొస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొత్రపాటి పల్లె గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు వివిధ రకాల సర్టిఫికెట్లు అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేకుండా నేడు జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికీ అవసరమైన సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపిపి సి. బాష, సి.రాజశేఖర్, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, సర్పంచ్ కాశీలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

యుపిఎస్‌సి విజేతకు విసి ప్రశంసలు

ప్రజాశక్తి- కడప అర్బన్

యోగివేమన విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ పూర్వ విద్యార్థి బి. ధర్మా నాయక్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణతై మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖలో సీనియర్ గ్రేడ్ గెజిటెడ్ ఆఫీసర్ పోస్టుకు ఎంపికైన సందర్భంగా విసి చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య సోమవారం ప్రశంసించారు. సుండుపల్లె మండలం, వైఎన్ పాళెం కుప్పగుట్టపల్లెకు చెందిన ధర్మానాయక్ 2017- 19 విద్యా సంవత్సరంలో వై వీయూ జర్నలిజం అండ్ కమ్యూనికేషన్‌లో పీజీ చదివారని చెప్పారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఢిల్లీలో జరిగిన ఇంటర్వ్యూలో 267 మందితో పోటీపడి ఎస్ టి కేటగిరీలో రాణించినట్లు తెలిపారు.



ధర్మానాయక్‌ను అభినందిస్తున్న విసి చింతా సుధాకర్

ఒంగోలు ట్రిపుల్‌ఐటిలో 402 మందికి ప్రవేశాలు

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి పరిధిలోని ఒంగోలు ట్రిపుల్‌ఐటికి 402 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించినట్లు డైరెక్టర్ జయ రామిరెడ్డి తెలిపారు. సోమ వారం ఇడుపులపాయ క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీలో ఒంగోలు ట్రిపుల్‌ఐటికి 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా 5మంది విద్యార్థులకు ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్లు సంధ్యారాణి, జయరామిరెడ్డి చేతుల మీదుగా ప్రవేశాలు అందజేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి, జయరామిరెడ్డి మాట్లాడుతూ ట్రిపుల్‌ఐటీలో ప్రవేశాలు పొందిన విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను నేర్చుకోవాలని కోరారు. సాంకేతిక విద్యలో విద్యార్థులు రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌కెవ్యాలీ అకాడమీ డీన్ రత్నకుమారి, ఒంగోలు అకాడమీ డీన్ రూపస్‌కుమార్, ఒఎస్‌టి గంగిరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థికి ప్రవేశ పత్రాన్ని అందజేస్తున్న డైరెక్టర్లు

రక్త గ్రూపులపై అవగాహన

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో సోమవారం రక్త గ్రూపులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు ప్రారంభించారు. కళా శాలలోని బాలికల అందరికీ రక్త నమూనాలను సేక రించి వారికి ఎంత మోతా దులో రక్తం ఉందో తెలి పారు. రక్త గ్రూపు, రక్త హీనత గురించి వివ రించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ ప్రతి ఒక్కరికి రక్తం తగినంత మోతాదులో ఉండాలన్నారు. ఆ మేరకు తగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రయివేట్ ల్యాబ్ టెక్నీషియన్‌లు అర్జున్ ల్యాబ్ గూడూరు జగన్, సురేష్, నవనందీశ్వర ల్యాబ్ నాగార్జున, గంగా జశ్విత ల్యాబ్ రాజశేఖర్, మథర్ థెరిస్సా ల్యాబ్ మహమ్మద్ రఫీ, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.


రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సిబ్బంది

లబ్ధిదారులు రూ.35 వేలు త్వరగా కట్టాలి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఇంటి లబ్ధిదారులతో త్వరగా రూ.35 వేలు కట్టించాలని మెప్మా అధికారి గంగులయ్య పేర్కొన్నారు. పట్టణంలోని భాకరాపురం సచివాలయంలో సోమవారం ఆయన వాలంటీర్లు, ఆర్‌పిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న కాలనీల పేరుతో ఊర్లు నిర్మిస్తున్నారని తెలిపారు. పులివెందుల హౌసింగ్ కాలనీకి సంబంధించిన లబ్ధిదారులతో రూ.35 వేలు త్వరగా కట్టించాలన్నారు. ఇల్లు పూర్తి చేసిన వెంటనే అర్హులైన లబ్ధిదారులకు ఇస్తామన్నారు. కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రెటరీ విజయభాస్కర్, సిఒ నాయుడు, నోడల్ ఆఫీసర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మెప్మా అధికారి గంగులయ్య

శ్మశాన వాటికకు స్థలం వితరణ


నాగేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని పుల్లూరు పంచాయతీ రహ మాత్‌ఖాన్ పల్లె హిందూ శ్మశాన వాటిక కోసం గ్రామవాసి, మండల వైసిపి నాయకులు ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి రూ.18 లక్షల విలువైన 18 సెంట్ల స్థలాన్ని శ్మశాన వాటికకు వితరణ చేశారు. ఈ సందర్భంగా సోమవారం నాగేశ్వర్‌రెడ్డిని వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఆంజనేయ కొట్టాలు సర్పంచు పెద్దిరెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, కొంగని వెంకటరమణ పాల్గొన్నారు.

పార్కులో నిబంధనలు తప్పక పాటించాలి

- మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు వాసుల ఆహ్లాదం కోసం గాంధీ పార్కును రూ.4.50కోట్లతో సుందరీకరించామని, పార్కులో నిబంధనల మేరకు నడుచు కోవాలని మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం సుందరీకరించిన ఈ పార్కు పదికాలాలపాటు సేవలందించాలంటే ప్రజలు నిబంధనలు పాటించాలని తెలిపారు. ఆ మేరకు సోమ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పెద్దనగరాల్లో ఉండే విధంగా అత్యాధునిక వస్తువులతో అన్ని వయసుల వారికి ఉపయోగపడేలా పార్కును తయారు చేశామన్నారు. క్యాంటీన్‌లో దొరికే తినుబండారాలను అక్కడే కూర్చుని తినాలన్నారు. పిల్లల పరికరాల పట్ల సంయమనం పాటించాలన్నారు. నలుగురు పిల్లలు కూర్చోవలసిన చోట అధిక బరువు ఉపయోగించడం వల్ల పిల్లలకు దెబ్బలు తగలడంతోపాటు పరికరాలు విరిగిపోయే ప్రమాదం ఉందన్నారు. సంయమనంతో సహనంగా వ్యవహరించి అందరి ఆహ్లాదానికి తోడ్పడాలని కమిషనర్ కోరారు.



నిరుపేద కుటుంబాలకు చేయూత

చాపాడు : మండలంలోని చియ్యపాడు గ్రామంలో ఐదు నిరుపేద కుటుం బాలకు ఇఆర్‌కెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒకొక్కరికి రూ. 5వేలు ఆర్థికసాయం అం దజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఇరగంరెడ్డి కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మానసికంగా, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఐదు నిరుపేద కుటుం బాలను గుర్తించి ఆర్థికసాయం చేశామన్నారు. మండలంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను ట్రస్ట్ ద్వారా పరిష్కరిస్తున్నామన్నారు. తమ కష్టాలను గుర్తించి అడక్కుండానే ఆర్థికసాయం చేసిన కార్తిక్‌రెడ్డి బాధితులు అభినందించారు.


పేద కుటుంబాలకు నగదు అందిస్తున్న కార్తీక్‌రెడ్డి

పుట్టగొడుగుల్లా చీనీ నర్సరీలు

భారీగా తగ్గిన మొక్కల ధరలు - ఆందోళనలో నర్సరీల యజమానులు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల నియోజకవర్గంలో చీనీ నర్సరీలు పుట్టగొడుగుల్లా ఉద్భవించాయి. చీనీ మొక్కల ధరలు భారీగా తగ్గాయి. నియోజకవర్గంలో ఎక్కువగా లింగాల, సింహాద్రిపురం, పులివెందుల మండలంలో చీనీ నర్సరీ సాగు విపరీతంగా పెరిగింది. అత్యధికంగా లింగాల మండలంలో చీనీ నర్సరీలు ఎక్కడ చూసినా కనిపిస్తాయి. గతేడాది చీనీ మొక్క రూ.100 నుంచి రూ.120 వరకు ధర ఉండేది. ఇక్కడ మొక్కల కోసం అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి రైతులు విరివిగా వచ్చి తీసుకుపోయే వారు. ఇక్కడ మొక్కలకు డిమాండ్ బాగా పెరిగింది. అధిక లాభాలు వస్తుండడంతో రైతులు నర్సరీల ఏర్పాటు వైపు ఎక్కువగా మొగ్గు చూపారు. ఈ నేపథ్యంలో విపరీతంగా ధరలు పడిపోయాయి. ప్రస్తుతం రూ.40 నుంచి రూ.50 మాత్రమే ఉంది. ధరలు తగ్గడానికి కారణం రైతులు విరివిగా నర్సరీలు ఏర్పాటు చేయడమేనని రైతులంటున్నారు. నర్సరీలను ఏర్పాటు చేసుకోవడానికి భారీగా పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. ఎందుకంటే మొదటగా సాగు చేసే కొత్త మట్టిని తోలుతారు. తర్వాత రైతు జంబోరా నారును తెచ్చుకొని ఆరు నెలలపాటు మొక్కలు పెంచాలి. అనంతరం చీని చెట్టు నుంచి కొమ్ములు వేరు చేసి వాటికి అంటుకట్టాలి. అంటు కట్టిన ఏడాదికి మొక్క చేతికి వస్తుంది. ఇలా మొక్క అంటు కట్టడానికి నైపుణ్యంగల కూలీల అవసరం ఉంది. వీరికి రోజుకు రూ.1000 కూలి ఇవ్వాల్సి ఉంటుంది. మొక్క అమ్మే దశలో కూడా చీని చెట్టును తవ్వ డానికి కూడా నైపుణ్యమైన కూలీల అవసరం. దీని వల్ల అధిక పెట్టుబడి అవుతుందని రైతులం టున్నారు.


నర్సరీలో సాగులో ఉన్న చీనీ మొక్కలు

ధరలు బాగా తగ్గాయి

చీనీ మొక్క ధరలు ప్రస్తుతం బాగా తగ్గాయి. నర్సరీ రైతులకు నష్టం వచ్చింది. అయిదేళ్ల నుంచి నర్సరీ సాగు చేస్తున్నాను. గతేడాది ఒక మొక్క రూ.100 నుంచి రూ.125 వరకు అమ్మాం. మంచి లాభాలు వచ్చాయి. ప్రస్తుతం నర్సరీలు విపరీతంగా పెరగడంతో మొక్క ధరలు భారీగా తగ్గాయి.

- అలవలపాటి వెంకట్రామిరెడ్డి, నర్సరీ రైతు, లింగాల

చీనీకాయ ధరలు నిలకడగా లేవు

చీనీ ధరలు నిలకడగా లేక పోవడం వల్ల రైతులు సాగు చేయడానికి ఇష్టప డటం లేదు. ధరల స్థిరీకరణ చేస్తే సాగు పెరగడానికి రైతులు ముందుకు వస్తారు.

- కె.రాజవర్ధన్‌రెడ్డి, నర్సరీ రైతు, లింగాల

కూలీలకు డిమాండ్

జంబోరా మొక్కలు నాటడానికి, వాటికి అంటు కట్టడానికి నైపుణ్యం గల కూలీలనే ఆశ్రయించాలి. విస్తారంగా చీని నర్సరీలు సాగు అవుతున్నందున కూలీలకు డిమాండ్ పెరిగింది. దీంతోపాటు కూళ్లు కూడా బాగా పెరిగాయి.

- రామలక్ష్మిరెడ్డి, నర్సరీ రైతు బోనాల, లింగాల

రాజకీయాల కోసమే అన్న క్యాంటీన్ సేవ : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాజకీయాల కోసమే తాను అన్న కాంటీన్ సేవ చేస్తున్నట్లు టిడిపి నేత సిఎం సురేష్‌నాయుడు పేర్కొన్నారు. పిఎన్ఆర్ ఫంక్షన్‌లోని అన్న క్యాంటీన్ ప్రాంగణంలోని తన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేది తెలుగుదేశం పార్టీనేనని, నిరుపేదల ఆహార భద్రతకు ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టారన్నారు. చంద్రబాబు రూ.5కే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు ఆహారం అందించారన్నారు. కార్మికులు పనులు చేసుకుని అన్న క్యాంటీన్లలో రూ.5 చెల్లించి కడుపు నిండా అన్నం తింటుంటే సిఎం జగన్ దాన్ని రద్దు చేసి వాళ్ల కడుపుకొట్టారని విమర్శించారు. 2024లో చంద్రబాబు అధికారంలోకి వచ్చేదాకా అన్న క్యాంటీన్లు కొనసాగిస్తున్నామన్నారు. ప్రొద్దుటూరు రాజకీ యాలు తమకు కొత్త కాదన్నారు. 1981 నుండి రాజకీయాల్లో కొన సాగు తున్నామని ఐ.సుబ్బారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే కొంత మంది కౌన్సిలర్లను నిలబెట్టి గెలిపించుకున్నామన్నారు. అధిష్టానం పార్టీ టికెట్ ఇస్తే ప్రజా సేవ చేస్తానన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రతి పేదవాడికి కూడు, గుడ్డ, ఇల్లు సమకూరుస్తానని తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే ప్రభుత్వ సాయంతో కొంత, తన సొంత నిధులతో పేద ప్రజలకు అందిస్తానన్నారు. అన్న క్యాంటీన్‌కు ప్రొద్దుటూరు ఎమ్మెల్యేను స్వాగతి స్తున్నామని, ఎప్పుడైనా తమ అన్న క్యాంటీన్‌కు వచ్చి పోవచ్చు అన్నారు. టిడిపి టికెట్ల కోసమే గుంపులుగా ఉన్నామని, ఎవరికి ఇచ్చినా అందరం కలిసి తమ పార్టీని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముక్తియార్, తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, శెట్టిపల్లి ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సుబ్బరాయుడు, సిద్దయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఎం సురేష్‌నాయుడు

ఖరీఫ్ పంట నమోదు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎఒ నవంత్‌బాబు

ప్రజాశక్తి - చక్రాయపేట

ఖరీఫ్-2023 సీజన్‌లో సాగయ్యే పంటలను తప్పనిసరిగా పంట నమోదు చేయించాలని ఎఒ నవంత్‌బాబు సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, ఆర్‌బికె ఇన్‌ఛార్జిలకు శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేయించడంలో రైతులు నిర్లక్ష్యం వహించకుండా వాలంటీర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మండలంలోని ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు తప్పకుండా ఇక్రాప్ చేయించుకోవాలని వివరించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇపంట నమోదు వల్ల పంట నష్టపరిహారం, పంటల బీమా పొందడానికి అర్హులవుతారన్నారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, ఎంపిడిఒ శివారెడ్డి, వేంపల్లి ఉద్యానశాఖాధికారి రెడ్డెయ్య, 11 సచివాలయాల జాయింట్ అజ్మోష్ అధికారులు పాల్గొన్నారు.

ఖాజీపేట : ఖరీఫ్ సీజన్ దృష్ట్యా పంటలు సాగు చేసుకునే రైతులందరూ ఇ క్రాప్ ద్వారా పంట నమోదు తప్పక చేసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకట సుబ్బారావు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం ఇక్రాప్ యాప్‌పై రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బం దికి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఉదయభారతి, ఎఒ నాగార్చన అవగాహన కల్పించారు. ఇ గ్రాఫ్‌పై రైతులకు అవగాహన కల్పించి నమోదులో అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు సచివాలయాలకు వచ్చే రైతులకు ఇ క్రాప్ గురించి వివరించి, అవగాహనకు వచ్చేలా కృషి చేయాలన్నారు.

పులివెందుల రూరల్ : మండలంలోని ప్రతి రైతు ఇ క్రాప్ కచ్చితంగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిని నాగలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం వ్యవసాయ కార్యాలయంలో ఉద్యానశాఖ, వ్యవసాయశాఖ అధికారులతో ఆమె సమావేశమయ్యారు. ప్రతి రైతు తప్పనిసరిగా తమ పొలంలో ఏ పంట వేసింది తప్పక ఇ క్రాప్ చేయించుకోవాలని సూచించారు. పంట వేసిన ప్రతి రైతు వారి ఆధార్ కార్డుతో ఆర్‌బికెలో సంప్ర దించాలని పేర్కొన్నారు. ఉద్యానశాఖాధికారి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ పండ్ల తోటలు వేసిన రైతులు కూడా ఇ క్రాప్ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిటి చంద్రశేఖర్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఓర్వలేక పత్రికాప్రకటనలివ్వడం తగదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మాజీ ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి ఓర్వలేనితనంతో పత్రికాప్రకటనలివ్వడం తగదని మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారురెడ్డి పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి రూ.1000 కోట్ల భూ కుంభకోణానికి పాల్పడినట్లు పత్రికాప్రకటన ఇవ్వ డంలో నిజంలేదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండ స్తున్నామన్నారు. ప్రొద్దుటూరు చుట్టుపక్కల ఎకరా గరిష్టంగా రూ.4కోట్లు విలువ వేసుకున్నప్పటికీ 250ఎకరాల కుంభకోణం చేసినట్లు వరద చెప్పడం హాస్యాస్పదమన్నారు. వరద స్వగ్రామమైన కామనూరుకు ప్రొద్దుటూరుకు ప్రతిరోజు నాలుగుసార్లు తిరిగే వరద ఇంత భూ కుంభకోణం జరుగుతూ ఉంటే ఎందుకు మౌనం వహించారని ఆయన ప్రశ్నించారు. రూ.1000కోట్లల్లో కనీసం రూ.300కోట్లు అయినా వరదకు ముట్టిఉంటేనే ఈ మౌనం అని తాము అనుకోవలా అని ప్రశ్నిం చారు. మైదుకూరు రోడ్డులో తమ అనుయాయులు సుమారు 4ఎకరాలు కొనగా అందులో కేవలం ఒకటిన్నర సెంటులో ఉప యోగంలో లేని ఏడెనిమిది దశాబ్దాలకు చెందిన పాడుబడ్డ లస్కర్ భవనం తొలగించినందుకే జిల్లా ఉన్నతాధికారులందరికీ ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసిన వరద రూ.1000కోట్ల భూ కుంభకోణంలో ఎందుకు మౌనం వహించారని అడిగారు. రిజిస్టర్ కార్యాలయంలో తాము అక్రమం చేస్తున్నట్లు ఒక్క ఆధారం చూపించాలని కోరారు. నాలుగేళ్లుగా ప్రజాజీవితంలో లేకుండా కేవలం రాజకీయ కాంక్షతో ఎన్నికలు వేళ నిరాధారమైన ఆరోపణలు చేయడం వరద వయసుకు తగదన్నారు. 26ఏళ్లుగా కిరణ్‌కుమార్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని, తనతోపాటు ఎమ్మెల్యే రాచ మల్లుగాని, కిరణ్‌కుమార్‌రెడ్డి గాని ఈ 26ఏళ్లల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలతో రుజువు చేస్తే ఇప్పటి ధర మేరకు సెంటుకు రూ.15లక్షలతోపాటు వడ్డీ కలిపి చెల్లిస్తామని ఛాలెంజ్ విసురుతున్నామన్నారు. స్థానికంగా ఉన్న బ్రహ్మసాధు మఠానికి చెందిన విశ్రాంత తహశీల్దార్‌కు చెందిన మూడుఇంచుల స్థలం ఆక్రమణకు గురైతే నానాహంగామా చేశారని ఇలాంటిది 250 ఎకరాలు అక్రమం చేస్తే పరిస్థితి ఎట్లుంటుందో ఆలోచించాలని సూచించారు. ఇప్పటికైనా అవగాహనతో మాట్లాడితే ప్రజల్లో విలువ ఉంటుందని బంగారురెడ్డి సూచించారు.


మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారురెడ్డి

బిజెపితో రాయలసీమకు ఉపయోగం లేదు

ప్రజాశక్తి - పొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

బిజెపి రాయలసీమ కార్యవర్గం సమావేశంలో ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి రాయలసీమ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నామని ప్రకటించారని, కానీ ఇప్పటివరకు రాయలసీమకు బిజెపి ఎలాంటి న్యాయం చేయలేదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. సిద్దేశ్వరం బ్రిడ్జి కం బ్యారేజ్ కావాలని చాలాకాలంగా రాయలసీమ వాసులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకునే వారు ఎవరూ లేరన్నారు. సిగ్గు లేకుండా అమరావతి రాజధానిని సమర్థిస్తూ ఉన్నామని ప్రకటనలు చేస్తూ ఉన్నారని, రాయలసీమలో ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాలేదన్నారు. ఎయిమ్స్ వంటి కేంద్ర సంస్థలను మంగళగిరికి తరలించారన్నారు. పదేపదే రాయలసీమ డిక్లరేషన్ అంటూ రాయలసీమకు ద్రోహం చేయొద్దని, కృషి సించాయ్ యోజన పథకం ద్వారా ఆంధ్ర ప్రాంతంలో పలు ప్రాజెక్టులు నిర్మించారని, రాయలసీమకు ద్రోహం చేసే అప్పర్ భద్ర ప్రాజెక్టుకు వేల కోట్లు కేటాయించారన్నారు. జాతీయ ప్రాజెక్టుగా చెప్పారని, గుండ్రేవుల ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి నిధులు కేటాయించాలని ములపాక ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించక ముందే, బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు రాయలసీమకు ఏం న్యాయం చేశారని లెక్కలతో సహా వివరించాలన్నారు. ఈ విషయంలో బిజెపి రాష్ట్ర నాయకత్వానికి కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నామని ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

మహిళలు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

ప్రజాశక్తి - పొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మహిళలు ఉన్నత స్థానాలు చేరుకోవాలని, నాబార్డు ద్వారా అన్ని విధాలా సహకారం అందిస్తామని ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి పేర్కొన్నారు. పట్టణంలోని సూపర్‌బజార్ రోడ్డులో సోమవారం ఏర్పాటు చేసిన వికసిత ఫౌండేషన్ రెండవ విడత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారం భించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు కుటుంబ ఆర్థిక పరిస్థి తులను మెరుగు పరుచు కునేందుకు నాబార్డు ద్వారా అందించే సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వికసిత ఫౌండేషన్ నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ చాలా బాగా ఉపయోగపడుతుందని తెలి పారు. మహిళలు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆహార ధాన్యాల ద్వారా తయారు చేసే చిరు పరిశ్రమలను స్థాపించుటకు మహిళలు ముందడుగు వేయాలని కోరారు. కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, ట్రైనర్ దేవిక పాల్గొన్నారు.



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆప్కాబ్ చైర్మన్ ఝాన్సీరాణి

రూ.2.30 లక్షల విలువైన నాగవర్ణం అందజేత

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని ఆంజనేయపురం గ్రామంలో వెలిసి, ప్రసిద్ధిగాంచిన శ్రీ పార్వతి సోమనాథేశ్వర స్వామి ఆలయంలోని శివలింగానికి వెండితో చేయించిన నాగవర్ణంను దాత వితరణ చేసినట్లు ఆలయ ధర్మకర్త కర్నాటి చక్రధర్‌రెడ్డి, సరళమ్మ పేర్కొన్నారు. సోమవారం దాత గుంటూరు వాస్తవ్యులు కీర్తిశేషులు చెరుకుపల్లి పాములు వారి ధర్మపత్ని చెరుకుపల్లి లక్ష్మీకుమారి వారి భర్త జ్ఞాపకార్థం సోమనాథునికి వెండితో నాగవర్ణం చేయించారు. ఆభరణాల విలువ రూ.2.30 లక్షలు ఉంటుందని వారు వివరించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారని వారు పేర్కొన్నారు.


నాగవర్ణం అలంకరణలో శివలింగం

మూడు వికెట్ల తేడాతో కడప జట్టు విజయం

ప్రజాశక్తి - కడప

కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో సోమవారం నిర్వహించిన మ్యాచ్‌లో కడప జట్టు మూడు వికెట్ల తేడాతో కర్నూలు జట్టుపై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 128 పరుగులు చేసింది. కడప జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 153 పరుగులు చేసింది. మూడు వికెట్ల నష్టానికి 53 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు రెండో ఇన్నింగ్స్ లో 52.2 ఓవర్లలో 223 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులోని మనోజ్‌రాజు 88 పరుగులు చేశాడు. కడప జట్టులోని మహమ్మద్ అస్లాం సాయి అర్జిత్ రెడ్డి చెరో నాలుగు వికెట్లు తీసుకున్నారు. అనంతరం రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు 38.0 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసి మూడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. జట్టులోని సుదర్శన్ 61, విజయ్ రామిరెడ్డి 55 పరుగులు చేశారు. కర్నూలు జట్టులోని దినేష్ కుమార్ 4 వికెట్లు తీసుకున్నాడు.

అర్జున్ టెండూల్కర్ డబుల్ సెంచరీ..

వై.ఎస్.ఆర్రెడ్డి ఎసిఎ స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ 205 (డబుల్ సెంచరీ) పరుగులు (నాటౌట్) చేయడంతో మొదటి ఇన్నింగ్స్‌లో అనంతపురం జట్టు 318 పరు గుల భారీ స్కోరు దిశగా ముందుకు దూసుకెళ్తుంది. 86 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో రెండవ రోజు ఆట ప్రారంభించిన అనంతపురం జట్టు రెండవ రోజు ఆట ముగిసిన సమ యానికి 58.0 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ జట్టులోని కెప్టెన్ అర్జున్ టెండూల్కర్ 142 బంతులను ఎదుర్కొని 18 బౌండరీలు, 14 బౌండరీ సిక్సుల సహాయంతో 205 పరుగులు (నాటౌట్) చేశాడు. ప్రశాంత్ 56 (నాటౌట్) పరుగులు చేశాడు. నెల్లూరు గట్టులోని సుతేజ్ రెడ్డి రెండు వికెట్లు తీసుకున్నాడు.

దళితులకు మొండిచేయి

- అసైన్మెంట్ భూముల కేటాయింపులో అక్రమం

ప్రజాశక్తి-నందలూరు

మండలంలోని నల్లతిమ్మయ్యగారిపల్లె గ్రామంలోని దళితులకు అసైన్మెంట్ భూముల కేటాయింపుల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని సోమవారం స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు దళితనాయకుడు పనతల రామచంద్రయ్య పేర్కొన్నారు. తాము ఎస్‌సి కులానికి చెందిన మాలవారమని, తమ గ్రామ పరిధిలో ఉన్న 293 సర్వే నెంబర్ లోని సుమారు 150 ఎకరాల ఉన్న ప్రభుత్వ భూమిలో సాగు చేసుకొనుటకు పేదలైన 20 మందికి కేటాయిం చమని తహశీల్దార్‌కు విన్నవించుకున్నట్లు తెలిపారు. సెంటు భూమి కూడా లేని అర్హులైన తమకు కాకుండా, వేరే పంచాయతీకి చెందిన అగ్రకులానికి చెందినవారికి భూములు ఇచ్చేందుకు కార్యాచరణ మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని రాజకీయ పెద్దల పుణ్యమా అని పేద దళితులమైన తమకు అన్యాయం చేసే లాగా పైరవీలు మొద లు పెట్టారని అన్నారు. ఇందు కోసం సహ కరిస్తున్న రెవిన్యూ అధి కారులపై చర్య తీసుకుని పేద దళి తులమైన తమకు న్యా యం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామం లోని దళితులు పాల్గొన్నారు.